TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 19, శనివారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 133 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని

సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య

3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణఅబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు

మిగతా 2 లో

పాకిస్థాన్‌లోని కోహాట్‌లో మసీదుపై ఉగ్ర దాడి

పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి..

ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి

50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం

పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం

ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు

టీజీఎస్ఆర్టీసీలో ఎన్నికల నగారా

అక్టోబర్ 9న పోలింగ్, 17న ఓట్ల లెక్కింపు

విడుదలైన ఆర్టీసీ ఎన్నికల పూర్తి షెడ్యూల్

2016లో చివరిసారిగా జరిగిన ఎన్నికలు

కార్మికుల వేతనాలపై చర్చించే అధికారం

గుర్తింపు సంఘానికే

మిగతా 2 లో

నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్ అరెస్ట్

నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..

మమత మద్దతు ప్రకటించిన గంటల్లోనే కాంగ్రెస్ అభ్యర్థి అరెస్టు

2007 నాటి భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలోని హత్య కేసులో అరెస్టు

ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకే మద్దతని ప్రకటించిన మమత

తృణమూల్ పేరు, గుర్తును స్తంభింపజేసిన ఎన్నికల సంఘం

పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరో కీలక మలుపు తిరిగాయి. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న మిలన్ ప్రధాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తమ మద్దతు కాంగ్రెస్‌కేనని మమతా బెనర్జీ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ అరెస్ట్ జరగడం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. 2007 నాటి నందిగ్రామ్ భూసేకరణ వ్యతిరేక ఉద్యమం సమయంలో నమోదైన పాత హత్య కేసులో ఆయనను అదుపులోకి

మిగతా 2 లో

కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

➤కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి➤2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న➤తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



తెలంగాణ సెప్టెంబర్ 18 తెలంగాణ మంజీరా

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి

మిగతా 2 లో

యుద్ధనౌకల ఢీ ఘటనలో పాక్ ఆరోపణలను ఖండించిన భారత్

నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదకర విన్యాసాలు చేసింది పాకిస్థానేనని ఆరోపణ

- భారత నౌక ఐఎన్ఎస్ కోల్‌కతాకు పెద్దగా నష్టం జరగలేదని వెల్లడి
- తప్పు చేసి నిందను భారత్‌పై నెట్టేందుకు పాక్ ప్రయత్నిస్తోందని విమర్శ

తెలంగాణ సెప్టెంబర్ 18 తెలంగాణ మంజీరా

అరేబియా సముద్రంలోని అంతర్జాతీయ జలాల్లో భారత, పాకిస్థాన్ యుద్ధ నౌకలు ఢీకొన్నాయన్న వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు సంబంధించి పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత్ పూర్తిగా కొట్టిపారేసింది. అసలు తప్పంతా పాకిస్థాన్‌దేనని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ అంశంపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో భారత నౌక రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిందన్న ఆరోపణలు

మిగతా 2 లో

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్

కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య

కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

తెలంగాణ సెప్టెంబర్ 18 తెలంగాణ మంజీరా

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి

మిగతా 2 లో

ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'..

- టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం
- మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
- ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం

కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

తెలంగాణ సెప్టెంబర్ 18 తెలంగాణ మంజీరా

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయనిఆరోపించారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

మిగతా 2 లో

రేవంత్ కు కేటీఆర్ సవాల్

మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి

బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్

హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ప్రయత్నించామని వెల్లడి

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు

తెలంగాణ సెప్టెంబర్ 18 తెలంగాణ మంజీరా

ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపించారు.కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. "మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి" అని సవాల్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించేందుకు తాము రాత్రింబవళ్లు ప్రయత్నిస్తే, తమపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు.అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది.అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

పాకిస్థాన్‌లోని కోహట్‌లో
మసీదుపై ఉగ్ర దాడి

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రక్తపాతం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కోహట్ నగరంలో శుక్రవారం ఓ మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటనలో ఐదుగురు పోలీసు అధికారులతో సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 56 మంది తీవ్రంగా గాయపడ్డారు.పోలీసు కార్యాలయాల సముదాయానికి సమీపంలో ఉన్న మసీదులోకి ఓ ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో దూసుకెళ్లాడు. ఈ భారీ పేలుడు ధాటికి మసీదు కుప్పకూలగా, సమీపంలోని పోలీసు భవనం ప్రహరీ గోడ సైతం నేలమట్టమైంది. అనంతరం, తుపాకులతో సాయుధులైన మరో ఇద్దరు ఉగ్రవాదులు పోలీసు ప్రాంగణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరపడంతో ఓ ఉగ్రవాది హతమయ్యాడు.గాయపడిన వారిలో అధికశాతం ప్రార్థనల కోసం వచ్చినవారేనని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ కిరాతక దాడిని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు ఆకాంక్షించారు.పొరుగునే ఉన్న హంగూ జిల్లాలో గురువారం జరిగిన బాంబు దాడిలో ఆరుగురు సైనికులు మరణించిన మరుసటి రోజే ఈ దారుణం జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో పాకిస్థానీ తాలిబన్లు (టీటీపీ) భద్రతా దళాలు, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులను ముమ్మరం చేశారు. కాగా, తాజా దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం

ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయా

రెవెన్యూ దరఖాస్తులు గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

తెలంగాణ మంజీరా హన్మకొండ

రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసీల్దార్ రాణి, ఇతర అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కార్యాలయంలోని రికార్డు రూము నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. రికార్డు రూముకు సంబంధించిన పలు అంశాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.నడికూడలో నిర్మాణంలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం భవనం పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధర్మారం--నడికూడ మధ్య కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

మొదటి పేజీ తరువాయి

ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

తమ వర్గం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని ఆమె వెల్లడించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారితో సమావేశమైన అనంతరం తమ వర్గం అభ్యర్థి సంచితా ప్రధాన్ డే పోటీ నుంచి తప్పుకోవడంతో మమతా బెనర్జీ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌ను 'సోదర పార్టీ'గా అభివర్ణించిన మమత, ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ సందేశం బెంగాల్ నుంచే ప్రారంభం కావాలని వ్యాఖ్యానించారు.మమత ప్రకటనపై కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి స్పందించారు. మద్దతు ప్రకటించే స్వేచ్ఛ మమతకు ఉందని, అయితే తాము మాత్రం ఆమె మద్దతును కోరలేదని స్పష్టం చేశారు. వారి అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న తర్వాతే మమత మద్దతు ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

మొదటి పేజీ తరువాయి

చెబితే నేనే భోజనం పెట్టి
పొలం చూపించేవాడ్ని

సిద్దిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తన భూములను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు.తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

యుద్ధనౌకల ఢీ ఘటనలో పాక్ ఆరోపణలను
ఖండించిన భారత్

మొదటి పేజీ తరువాయి

అసంబద్ధమని, నిరాధారమని పేర్కొన్నారు. ఈ ఘటనపై పాకిస్థాన్ హైకమిషనర్‌ను భారత్ వివరణ కోరగా, వారు ఊహించినట్లుగానే ఎదురుదాడికి దిగి ఆ నిందను భారత్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ పూర్తిగా తోసిపుచ్చుతోందని ఆయన తెలిపారు. ప్రమాదకర విన్యాసాలు చేస్తూ, సముద్రంలో ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన అంతర్జాతీయ నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని భారత్ ఆరోపించింది. అంతేకాకుండా, సముద్ర జలాల్లో ప్రమాదాల నివారణకు సంబంధించి 1991లో భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని కూడా పాక్ అతిక్రమించిందని వివరించింది.ఈ ఘటనలో చిక్కుకున్న భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతాకు ఎటువంటి తీవ్ర నష్టం జరగలేదని, ప్రస్తుతం అది సముద్రంలో తన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే భారత్‌పై ఇలాంటి ఆరోపణలు చేస్తోందని భారత్ స్పష్టం చేసిందొాట్టేసింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే తెలంగాణ శాసనసభ సభ్యత్వాన్ని కోల్పోయినట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ (బిఆర్ఎస్) తరఫున గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా, కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుండి ఎంపీగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. స్వచ్ఛందంగా రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (యాంటీ డిఫెక్షన్ లా) ప్రకారం ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం హైకోర్టు ఈ మెగా తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో కాంగ్రెస్‌లోకి వెళ్లిన మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలలో కూడా వణుకు మొదలైంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన గుండు సుధారాణి......

వరంగల్ తెలంగాణ మంజీరా సెప్టెంబర్ 18.

వరంగల్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ. కుడా. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి శుక్రవారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తనను కుడా చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సాలువతో సన్మానించారు.. ఈ సందర్భంగా వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చించారు.

టీజీఎస్ఆర్టీసీలో ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ ఎట్టకేలకు విడుదలైంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, యాజమాన్యం ఎట్టకేలకు తేదీలను ఖరారు చేసింది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవానికి 2018లోనే ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వం వీటిని జరపలేదు. దీంతో కార్మికుల నిరీక్షణ సుదీర్ఘంగా కొనసాగింది.ఈ ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు పొందే సంఘానికే కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏ, సర్వీస్ నిబంధనల వంటి కీలక అంశాలపై యాజమాన్యంతో మరియు ప్రభుత్వంతో అధికారికంగా చర్చలు జరిపే హక్కు ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలను కార్మిక సంఘాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి.రాష్ట్ర, రీజనల్ స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. రీజనల్ స్థాయిలో ఆఫీసర్ హోదాలో ఉన్నవారు మినహా, మిగిలిన కార్మికులు, ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తాజా షెడ్యూల్ విడుదలవడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది.

అర్హతలు లేకుండా బోన్ సెట్టింగ్.. ధన్వంతరి హాస్పిటల్ సీజ్

హుస్నాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాసాక్షి)

హుస్నాబాద్ పట్టణంలో సరైన విద్యార్హతలు, వైద్య అర్హతలు లేకుండా 'ధన్వంతరి హాస్పిటల్' పేరుతో బోన్ సెట్టింగ్ నిర్వహిస్తున్న అంకం శ్రీనివాస్‌పై మెడికల్ అధికారులు చర్యలు చేపట్టారు. హాస్పిటల్‌ను తనిఖీ చేసి సీజ్ చేశారు.మెడికల్ అధికారి పొన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంకం శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

హరిజనవాడలో ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

తెలంగాణ మంజీరా రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలో హరిజన వాడలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 59వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ అక్కినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు అందరితో కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ఒకే కుటుంబ సభ్యుడిగా ఉంటూ ప్రజా సేవ చేస్తూ నియోజకవర్గం నడిపిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస గారికి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని అన్నారు హరిజనవాడ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓదారప్ రమేష్ ఆనంద్ సింగరాపు పవన్ మల్యాల లింగయ్య రాజేశం గంగాధర్ గంగారెడ్డి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

జన్నారం అంగన్వాడి 2 లో పోషణ మాసం కార్యక్రమం.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 18 సెప్టెంబర్ (తెలంగాణ మంజీరా)

జన్నారంమండలంలోని జన్నారం రెండవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి అజ్మీర కళావతి-నందునాయక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు.సరైన పౌష్టికాహారం తీసుకుంటే అదే శరీరానికి ఔషధంగా పనిచేస్తుందని ఆమె సూచించారు.అలాగే మొదటి 1000 రోజులు మానవుని దశలో అత్యంత కీలకం,గోల్డెన్ పీరియడ్ లాంటిదని ఆమె చెప్పారు.గర్భవతి కాలం నుండి పిల్లలకి 2 సంవత్సరాలు వచ్చేవరకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలి అని,అదే బిడ్డ ఆరోగ్య కరమైన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, గర్భిణీ స్త్రీలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంలో ఇంట్లో పురుషుల బాధ్యతగా సహకరించాలని ఆమె సూచించారు.అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు,పిల్లలకి అన్నప్రాసన,అక్షరాభ్యాసం,పోషణపై ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జన్నారం ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.వాణి,గ్రామ ఉప సర్పంచి మహ్మద్ నయీం, వార్డు మెంబర్ లు ఎం.డి అత్తర్, అంగన్వాడీ టీచర్లు సుజాత,పార్వతీ,సునీత, అంగన్వాడీ ఆయాలు, ఆశాలు గర్భిణీ లు, బాల, బాలికలు, తల్లి తండ్రులు, పాల్గొన్నారు.

కోటి ఎకరాలు 22A లో ఉంది

-కేటీఆర్, హరీష్ రావు దుష్ప్రచారం చేస్తే ఉరుకోం -కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించాం

-ప్రస్తుతం 22ఏలో కేవలం 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది -ఎప్పుడైన, ఎక్కడైన చర్చకు కాంగ్రెస్ సిద్ధమే..!

-మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సవాల్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కోటి ఎకరాలు 22ఎలో ఉందని, కేటిఆర్, హరిష్ రావులు దుష్ప్రచారం చేస్తున్నారని డిసిసి అద్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చేర్యాల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో అక్రమంగా అసైన్డ్ భూములను దోచుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దోచుకున్న భూముల వివరాలన్నీ బయటపెడతామని పేర్కొన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీష్ రావు 22(ఏ) జాబితా విషయంలో దుష్ప్రచారం సాగిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి తీసుకొచ్చి, ఏకంగా 22.93 లక్షల ఎకరాలు 22(ఏ)లో పెట్టిన వాళ్లే, ఇప్పుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని ఆయన వివరించారు. ప్రస్తుతం 22 ఏ లో కేవలం 3.75 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాత్రం ప్రజలను గందరగోళానికి గురి చేసేలా కోటి ఎకరాలు 22(ఏ) లో ఉందని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో, ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నేతలు అసైన్డ్ భూములను దోచుకున్నారని ఆయన వివరించారు. ఫామ్ హౌస్ ముందు డప్పు కొట్టిన దళితులను అవమానించేలా, ఆ రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన అన్నారు. స్వీకర్ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో కొత్త పాలసీలు తెచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. బిఆర్ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని, ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సత్యం శ్రీరంగం సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

తారా కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు బోధించుటకు వివిధ విభాగాలలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతున్నదని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.ప్రవీణ ఒక ప్రకటన లో తెలిపారు. తారా కళాశాలలో బీ.బి.ఏ. రిటైల్ ఆపరేషన్స్ లో ఒకటి ఒకటి; పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆయా పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కనీసం 55% మార్కులతో పాసై ఉండాలని, ఎస్సీ ,ఎస్టీ, అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని, అనుభవం నెట్, స్లేట్, పీహెచ్డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తారా కళాశాలలో ఈనెల 19న జరిగే డెమో, ఇంటర్వ్యూ కు ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఒక జిరాక్స్ సెట్ కాపీల తో అటెండ్ కావాలని ఆమె పేర్కొన్నారు.

పట్టణంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని బైపాస్ గల శివాని అపార్ట్మెంట్ గణేష్ మండల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ బాలాజీ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించి అన్నదానం చేపట్టారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాతగా వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు ఆర్ మధు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

కెనాల్‌ను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

అందోల్, తెలంగాణ మంజీరా న్యూస్ :

అందోల్ నియోజకవర్గంలో ని చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామ శివారులోని చెరువులకు కెనాల్ ద్వారా సాగునీరు అందించే అవకాశాలను ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇరిగేషన్ డీఈ మధుసూదన్, ఏడబ్ల్యూయూ మధుసూదన్ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి సాయిలు, మహేష్ రాథోడ్ తో కలిసి కెనాల్‌ను పరిశీలించారు.సింగూర్ కెనాల్ ద్వారా బొమ్మారెడ్డిగూడెం పరిధిలోని పోష్‌కుంట, ఏశ్వమ్ చెరువు, గొల్లకుంట, నాన్ చెరువు, కోమటి చెరువులకు నీటిని అందించే అవకాశాలపై అధికారులు ఆరా తీశారు. ఆయా చెరువులకు కెనాల్ ద్వారా నీటిని మళ్లించేందుకు అవసరమైన పనులు, చేపట్టాల్సిన వివరాలను సేకరించారు. త్వరలోనే పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి కెనాల్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి సాయిలు, మహేష్ రాథోడ్, హరి నాయక్, డీలర్ కిషన్, జాదవత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గణపయ్య నిమజ్జనం స్థలం పరిశీలన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట వద్ద చేపట్టిన నిమజ్జనం, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన లైటింగ్, బ్యారికేడింగ్, భద్రతా చర్యలు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మున్సిపల్ శాఖ తరఫున అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, నాయకులు కూన సంతోష్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, సతీష్ రెడ్డి, వెంకట్రాజు, నవాజ్, వంశీ, అశ్విన్, హరీష్, ప్రశాంత్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాజిద్, నాయకులు నరేన్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నెస్ట్ వృద్ధాశ్రమం పరిశీలన

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

అమీన్‌పూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య శుక్రవారం అమీన్‌పూర్‌లోని శ్రీవాణి నగర్‌లో ఉన్న నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వారికి అందుతున్న వసతులు, ఆహారం, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, భద్రత, తదితర అంశాలను పరిశీలించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకొని, వారికి అవసరమైన న్యాయపరమైన సహాయం ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వృద్ధులను గౌరవించడం, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె పేర్కొన్నారు. వృద్ధులు తమకు ఎదురయ్యే ఏవైనా న్యాయపరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

-అంగరంగవైభవంగా సాగిన శోభయాత్ర

-చిన్నారుల ఆట పాట -భక్తి శ్రద్ధలతో సంబరాలు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండపాల్లో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు, భక్తులతో కలిసి గణేశ్ ఉత్సవాలలో గంగమ్మ ఒడికి గణపయ్య నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా లడ్డు ప్రసాదం రూ.11వేలు విజయకుమార్ , మోహన్ రూ. 10500లకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను తరతరాలకు అందించే వేదికలు. శ్రీ గణనాథుని ఉత్సవాలు భక్తితో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందించే సందర్భం. సనాతన ధర్మం మనకు భక్తితో పాటు ధర్మం, సేవ, పరస్పర గౌరవం, మానవత్వం వంటి విలువలను నేర్పుతుంది. శ్రీ గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల ఆట పాటలతో అంగరంగవైభవంగా గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

ఎబివిపి ఆధ్వర్యంలో సెమినార్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, శాఖ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు, యోధులు పోరాడారు. భారత ప్రభుత్వం సెప్టెంబర్ 17, 1948న 'ఆపరేషన్ పోలో' పోలీసు చర్య ద్వారా హైదరాబాద్‌ను భారత యూనియన్‌లో విలీనం చేసింది. నిజాం పాలన నుంచి విముక్తి పొంది, ప్రజలకు స్వేచ్ఛ లభించిన ఈ చారిత్రక సంఘటన జ్ఞాపకార్థం. ఈ,రోజును విమోచన దినంగా పాటిస్తారు అని వారు తెలిపారు. నిజాం సైన్యాధిపతి సయ్యద్ అహ్మద్ ఎల్–ఎడ్రూస్ లొంగిపోయారు. నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రేడియో ద్వారా తన ఓటమిని, కాల్పుల విరమణను ప్రకటించి, భారత్‌లో హైదరాబాద్ విలీనాన్ని అంగీకరించారు. ఫలితం: సెప్టెంబర్ 18న అధికారికంగా లొంగిపోవడం పూర్తయింది. దీంతో నిజాం నిరంకుశ పాలన అంతమై, ప్రజలకు రజాకార్ల హింస నుంచి విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విజయ్ రెడ్డి, జాతి కార్యవర్గ సభ్యులు జాల్లారెడ్డి, జిల్లా కన్వీనర్ రాజుగారు, శ్రావణి, ధనరాజ్ , శ్రీనివాస్ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

.చండూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి: ఎస్పీ శరత్ చంద్ర పవార్

తెలంగాణ మంజీరాచండూరు మండలం సెప్టెంబర్ 18

నల్గొండ జిల్లా చండూరు పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాన్ని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం

నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు.చండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు.అనంతరం పోలీస్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, సమన్వయంతో పనిచేస్తూ చండూరు పరిధిలో శాంతిభద్రతలను కాపాడాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ తనిఖీలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చండూరు సీఐ రాము, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ శివకుమార్‌తో పాటు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ చెక్కును పేదలకు వరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

శంకరంపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోపని వెంకటపురం గ్రామానికి చెందిన సునీత ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 7వేలు చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. సాయిలు,కోణం అంజయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,సాయిలు,దమ్మ నాగయ్య,దమ్మ మల్లయ్యా, ఎల్లయ్య, ప్రశాంత్, సాగర్ తదితరులు ఉన్నారు.

గణపయ్య నీ దీవెనలు ఉండాలయ్య

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లో గల హరిత నగర్ వినాయక మండపాన్ని సందర్శించిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నవరాత్రిలో భాగంగా గణపయ్యను దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ వినాయక కుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి అనిల్ కుమార్ వివేక్ పాల్గొన్నారు.

రుద్రంగిలో ఘనంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

తెలంగాణ మంజీరా రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఘనంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జరిగాయి.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం కోసం వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి శాలువా కప్పి ఆలయానికి ఆహ్వానించారు.అనంతరం అభిమానులు కార్యకర్తలు నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ కేక్ కట్ చేశారు.ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి,మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య,స్థానిక నాయకులు మాట్లాడుతూ.రుద్రంగి ముద్దుబిడ్డ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అయినటువంటి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుకోవలని అలాగే మరెన్నో పదవులు చేపట్టి ప్రజా సేవచేయలని కోరుకున్నారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,మాజీ సర్పంచ్ తర్రె మనోహర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,మండల ఉప అధ్యక్షుడు అక్కినపెల్లి శ్రీనివాస్,ఆత్మ కమిటీ మెంబర్ కట్కూరి దాసు,వార్డు మెంబర్లు,శీలం స్వాతి మీనయ్య,గుగ్గిళ్ల వెంకటేష్,పుదరి మహిపాల్,ఎర్రం అరవింద్,లావుడ్యా సతీష్,ద్యావల రవి,గంధం మనోజ్,పుట్కపు మహిపాల్,నాయకులు,గడ్డం శ్రీనివాస్,తర్రె లింగం, కొమిరె శంకర్,,సనుగులగంగాధర్,దువ్వక గంగాధర్,దాసరి గంగరాజం,ధర్నా మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే కాంగ్రెస్ పార్టీ సేవదళ్ కమిటీలు

పార్టీ బలోపేతానికి పెద్ద పీఠ

ప్రభుత్వ సంక్షేమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ పార్టీ సేవదళ్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు నర్సింలు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సేవదళ్ కమిటీ ఆదేశాల మేరకు త్వరలోనే మండల స్థాయి కమిటీలు నియమించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ అద్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు అయిదాల నర్సింలు అన్నారు. శుక్రవారం జహీరాబాద్ మండల సేవాదల్ కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ సేవాదల్‌ను బలోపేతం చేయాలని సభ్యులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ కార్యక్రమాలపై సేవదళ్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ ప్రతిష్ఠితపై గ్రామ స్థాయి నుండి, మండల సేవదళ్ కమిటీలు నియమించి, కాంగ్రెస్ పార్టీని బలోపేతం పై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవదళ్ కమిటీ సభ్యులు పుర్ర శ్రీనివాస్, మేతరి దేవదాస్, మేతరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలే స్ఫూర్తి!

భూమి.. భుక్తి.. వెట్టి విముక్తి కోసం సాగిన పోరాటాన్ని మరవొద్దు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరించడం సరికాదు: ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్

పాలకుర్తి, సెప్టెంబరు 18 (తెలంగాణ మంజీరా):

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకు ప్రజలు ముందుకు సాగాలని ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. సెప్టెంబరు 17ను పురస్కరించుకొని శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. కాసిం, రాష్ట్ర కమిటీ సభ్యుడు సుధమల్ల భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్టోబరు 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఎం.డి. కాసిం, సుధమల్ల భాస్కర్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. ఈ పోరాటంలో జనగామ జిల్లా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. పోరాట అమరవీరుల ఆశయాలను విస్మరించకుండా తెలంగాణ ప్రజానీకం ముందుకు తీసుకెళ్లాలని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం లేదని వారు పేర్కొన్నారు. పోరాట చరిత్రను 'విమోచన' పేరుతో హిందూ--ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం సరికాదని విమర్శించారు. కమ్యూనిస్టుల త్యాగాలతో సాగిన పోరాట చరిత్రను విస్మరించరాదని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పైండ్ల యాకన్న, మిట్ట అంజన్న, జన సాంస్కృతిక కళామండలి జనగామ జిల్లా కార్యదర్శి ఎం.డి. అబ్బాస్, రేండ్ల ఉమా, బీసీ మహిళ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దుంపల లక్ష్మి, ఎం.డి. నబీన్‌సాబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.